బండి వంశీగౌడ్‌కు ఎమ్మెల్యే నివాళి



బీఆర్ఎస్ నేత వంశీగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

శామీర్‌పేట, ఫిబ్రవరి 8: బాబాగూ గ్రామ బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు బండి వంశీగౌడ్ ఆకాల మృతి తెలిసిందే. శనివారం ఆయన నివాసంలో నిర్వహించిన దశదిన కర్మలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రవి, మాధవరెడ్డి, బబ్లూరెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి

సీసీ రోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ చేతన

రామంతాపూర్,ఫిబ్రవరి 8: హబ్సిగూడ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డి వీధినంబర్ 8 లో శనివారం జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీశ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలన్నారు.కార్యక్రమంలో నాయకులు సంజయ్‌పటేల్, ఎల్లాచారి,వెంకటేశ్ గుప్తా,వర్క్‌ఇన్స్పెక్టర్ రమేశ్ పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్‌ను ప్రారంభించాలి

మేడ్చల్, ఫిబ్రవరి 8: మేడ్చల్ పట్టణంలోని శ్రీ దాక్షాయణి సమేత రామలింగేశ్వర కల్యాణ మహోత్సవం ఈనెల 26న జరుగనున్న సందర్భంగా ఆలయ సమీపంలో నిర్మాణంలో ఉన్న రైల్వే అండర్ పాస్ నిర్మాణాన్ని ఈనెల 25లోగా ప్రారంభించాలని పట్టణ నాయకులు కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం రైల్వే అండర్ పాస్ నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కల్యాణ మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తారని, వారికి ఇబ్బందికి కల్గకుండా అండర్ పాస్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివశంకర్, నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, రాకేశ్, కొడె మహేశ్, సత్యనారాయణ, నర్సింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అండర్ పాస్ పనులను పరిశీలిస్తున్న కాంట్రాక్టర్, నాయకులు

నరక ప్రయాణం

- మేడ్చల్‌లో పెచ్చుమీరిన ట్రాఫిక్ సమస్య
- ఫ్లై ఓవర్‌ల నిర్మాణంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం
- రోడ్డుదాటాలంటే భయం..భయం
- ప్రమాదాల బారిన ప్రజలు

మేడ్చల్, ఫిబ్రవరి 6: మేడ్చల్‌లో ప్రయాణం నరకప్రాయంగా మారింది. పట్టణం మీదుగా వెళ్తున్న 44 జాతీయ రహదారి పొడువునా పెచ్చుమీరిన ట్రాఫిక్ సమస్యతో ప్రజలు సతమతం అవుతున్నారు. ఎప్పుడు ఏ రూపంలో ప్రమాదం బారిన పడాల్సి వస్తుందోనని జంకుతున్నారు.

జాతీయ రహదారిపై నిర్మిస్తున్న ఫ్లై ఓవర్‌ల నిర్మాణంలో కేంద్ర ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణా లోపం, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో మరింత చిక్కులు తెచ్చిపెడుతుంది. వాహనదారులు ప్రమాదాల బారిన పడి క్షతగాత్రులు అవుతున్నారు. ప్రాణాలు కూడా పోతున్నాయి.

గుండ్లపోచంపల్లి నుంచి కాళ్లకల్ వరకు

మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో కేంద్ర ప్రభుత్వం 44వ జాతీయ రహదారిని గుండ్లపోచంపల్లి నుంచి కాళ్లకల్ పారిశ్రామికవాడ వరకు ఆరులైన్ల రహదారిగా విస్తరణ పనులు చేపట్టారు. అలాగే గుండ్లపోచంపల్లి నుంచి అత్వెల్లి వరకు ప్రధానంగా మేడ్చల్ పట్టణ ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఫ్లైఓవర్, అండర్ పాస్‌ల నిర్మాణం చేపట్టారు. గుండ్లపోచంపల్లి నుంచి కండ్లకోయ వరకు రెండు అండర్‌పాస్‌లు, మేడ్చల్ పారిశ్రామికవాడ నుంచి అత్వెల్లి వరకు నాలుగు కిలో మీటర్లు 72 పిల్లర్లతో ఫ్లై ఓవర్, ఐటీఐ నుంచి రేకుల బావి వరకు అత్వెల్లి మజీద్‌పూర్, రేకుల బావి వద్ద రెండు అండర్‌పాస్‌లను నిర్మిస్తున్నారు. ఈ పనులు నత్తనడకన సాగడం వాహనదారులు, పట్టణవాసులకు ప్రాణసంకటంగా మారింది.

అడుగడుగునా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

అండర్‌పాస్‌లు, ఫ్లై ఓవర్ల నిర్మాణంలో అడుగడుగునా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కన్పిస్తుందన్న విమర్శలు

మేడ్చల్‌లో నిత్యకృత్యమైన మారిన ట్రాఫిక్

వెల్లువెత్తుతున్నాయి. పని అయిందా లేదా అన్నట్టు వ్యవహరించడం తప్పా ట్రాఫిక్ సమస్యలు, ప్రజల భద్రతను గాలికి వదిలేసినట్టు పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫ్లై ఓవర్ నిర్మాణం చేసే సమయంలో సర్వీసు రోడ్లు వేయాల్సి ఉండగా వేయడం లేదు. రోడ్డును విస్తరించేందుకు అవకాశం ఉన్నా పట్టించుకోవడం లేదు. విద్యుత్ స్తంభాలను జరపాల్సి ఉన్నా జరుపడం లేదు. ప్రతి రోజు వేల సంఖ్యలో వాహనాలు తిరిగే రహదారి గుంతలమయంగా, ఎత్తు పల్లాలు ఉన్నా పట్టించుకోకుండా అలాగే వదిలేస్తున్నారు. ఎలాంటి ప్రమాద సూచికా బోర్డులు ఏర్పాటు చేసిన పాపాన పోలేదు. దీంతో ప్రజలు ప్రమాదాలు బారిన పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లోనే కాకుండా ఏ సమయంలో చూసినా ట్రాఫిక్ స్తంభించి ప్రజలు ప్రత్యక్ష నరకాన్ని చవి చూస్తున్నారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులు సత్యసాయి పెట్రోల్ బంక్, అంబేద్కర్ విగ్రహం, వివేకానంద విగ్రహం, బస్‌డిపో వద్ద రోడ్డు దాటాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని

ప్రమాదాలకు కారణమయ్యే మజీద్ ఎదుట ఉన్న రోడ్డు

వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటి వరకు పదుల సంఖ్యలో ప్రమాదాలు జరిగిన 20 మందికి పైగా మృత్యువాత పడ్డారు. నెల రోజుల వ్యవధిలో జరిగిన మూడు ప్రమాదాల్లో ఆరుగురు మృతి చెందారు. పనులు మార్చి 25న పూర్తి కావాల్సి ఉండగా ఇంకా చాలా పనులు చేపట్టాల్సి ఉంది. నిర్మాణ వేగం చూస్తుంటే మరో ఏడాదిలో అయినా పనులు పూర్తి సమయం తీసుకుంటుందా అన్న అనుమానాలను ప్రజలు వ్యక్తం చేస్తున్నారు.

మేడ్చల్ రావాలంటే భయంగా ఉంది

మేడ్చల్‌కు రావాలంటే భయంగా ఉంది. రాజబొల్లారం నుంచి నగరానికి వెళ్లాలంటే మేడ్చల్‌కు రావడం లేదు.శామీర్‌పేట, రింగు రోడ్డు సర్వీసు రోడ్డును ఎంచుకుంటున్నాం. ఫ్లై ఓవర్ పనులు దృష్ట్యా అత్యవసరమైన రావడం లేదు. పిల్లలు పాఠశాలలు, కళాశాలలు వెళ్లే వచ్చే వరకు ప్రతి రోజు ఎదురుచూడాల్సి వస్తుంది. త్వరితగతిన పనులు పూర్తి చేయాలి. **-సుదర్శన్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి, రాజబొల్లారం**

నరకాన్ని తలపిస్తున్న రహదారి

సరియైన ప్రణాళిక లేకుండా జరుగుతున్న జాతీయ రహదారి పనులు నరకాన్ని తలపిస్తున్నాయి. సర్వీసు రోడ్లు వేయడం లేదు.ఒకచోట తారు రోడ్డు, మరోచోట మట్టిరోడ్డు, ఇంకో చోట గుంత లు ఉంటున్నాయి. రహదారిపై వెళ్లాలంటేనే భయంగా ఉంది. కాంట్రాక్టర్ తీరుపై అధికారులు చర్యలు తీసుకోవాలి. వెంటనే పనులు చేయించాలి **-సంజీవరావు, మేడ్చల్ పట్టణవాసి**

రేపు జాబ్ మేళా

మేడ్చల్, ఫిబ్రవరి 8: నిరుద్యోగ యువతకు వివిధ కంపెనీల్లో ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ఈనెల 10వ తేదీన మేడ్చల్‌లో జాబ్‌మేళాను నిర్వహించనున్న ఎంపీడీవో వసంత లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఈజీఎం ఆధ్వర్యంలో జరుగనున్న జాబ్ మేళా సోమవారం ఉదయం 10.30 గంటలకు మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలోప్రారంభమవుతుందన్నారు. 7, 8వ తరగతి పాస్ లేదా ఫెయిల్, టెన్, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్, ఎంఫార్మసీ విద్యార్హత ఉన్న అభ్యర్థులు జాబ్ మేళాలో పాల్గొనడానికి అర్హులని తెలిపారు. ఈ అవకాశాన్ని మండలంలోని నిరుద్యోగ యువతీ యువకులు వినియోగించుకోవాలని ఆమె కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ఉప్పల్,ఫిబ్రవరి 8: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందారు. ఈ సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. ఉప్పల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు అక్కడి వెళ్లి చూడగా అతను మృతి చెంది ఉన్నాడు. అతడు బ్రౌన్ అండ్ బ్లాక్ కలర్ చెక్స్ షర్టు,బ్రౌన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు. మృతుడి ఒంటిపై ఎటువంటి గాయాలు లేవు. మృతదేహాన్ని గాంధీకి తరలించి, కేసు నమోదు చేసిపోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న సైన్స్‌ఎగ్జిబిషన్

ఉప్పల్: హబ్సీగూడలోని అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ రిజినల్ డైరెక్టర్ శ్రీకాంత్ రెడ్డి హాజరైనారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రకారకాల ప్రాజెక్టులు,రోబొటిక్ ప్రదర్శనలు తయారు చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శివ కుమార్, కరస్పాండెంట్ కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మల్కాజిగిరి, ఫిబ్రవరి 8: పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శనివారం బోయిన్పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో మల్కాజిగిరి డివిజన్ డివిజన్, బాల సరస్వతి నగర్ కాలనీకి చెందిన శరన్ ఎవెలిన్ ఎమ్మెల్యే ద్వారా సీఎంసహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. మంజూరైన రూ.2,00,000లక్షల ఎల్ఓసీ పత్రాన్ని ఎమ్మెల్యే వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ , జేఏసీ అధ్యక్షుడు వెంకన్న, నీలం సతీశ్, జనార్దన్, ఉపేందర్, నవీన్, పాల్గొన్నారు.

ఎల్ఓసీ పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

టీవీఎస్‌పై కుంభమేళాకు వృద్ధుడు

రామంతాపూర్,ఫిబ్రవరి 8: రామంతాపూర్ సత్యనగర్‌కు చెందిన 80 సంవత్సరాల వృద్ధుడు గీతకార్మికుడు మిట్టపల్లి రాములు శనివారం రామంతాపూర్ నుంచి టీవీఎస్ మోపైడ్‌పై కుంభమేళాకు బయలు దేరాడు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సర్వబాబు యాదవ్ మల్లికార్జున్ స్వామి ఆలయం నుంచి జెండా ఊపి అతని యాత్రను ప్రారంభించారు.



జెండా ఊపి యాత్రను ప్రారంభిస్తున్న సర్వబాబు యాదవ్

ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తాం

ఉప్పల్, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేస్తూ పేద, మధ్యతరగతి విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తున్నామని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారంలోని వెస్లీ కోఎడ్యుకేషన్ హై స్కూల్ గవర్నమెంట్ ఎయిడెడ్ పాఠశాలలో అధ్యాపకుల కొరత కారణంగా గత సంవత్సర కాలం నుంచి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఓ ప్రైవేటు ఉపాధ్యాయురా లిని నియమించి ప్రతినెల ఆమెకు గౌరవ వేతనం ఇస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆమె గౌరవ వేతనాన్ని కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ అందశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, కోటేశ్వరరావు, భాష, బీఆర్ఎస్ నాయకులు సాయి జన్ శేకర్, కట్టబుచ్చన్న గౌడ్, పాల్గొన్నారు.

గౌరవ వేతనం అందజేస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్‌శేఖర్

ఆస్తిపన్ను వసూలు ముమ్మరం చేయండి

అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న డీసీ జగన్

కాప్రా, ఫిబ్రవరి 8:కాప్రాసర్కిల్‌లో ఆస్తిపన్ను వసూళ్లను ముమ్మరం చేయాలని సర్కిల్ డిప్యూటీకమిషనర్ సూచించారు. సర్కిల్ కార్యాలయంలో రెవెన్యూ విభాగానికి చెందిన బిల్‌కలెక్టర్లు, టాక్స్ ఇన్‌స్పెక్టర్లు, వాల్యుయేషన్ అధికారులతో శనివారం జరిగిన సమావేశంలో డీసీ మాట్లాడుతూ 2024-2025 సంవత్సరానికి గాను ఆస్తిపన్ను వసూళ్ల టార్గెట్ రూ.72.43కోట్లను సాధించే దిశగా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సూచించారు. శనివారం వరకు రూ.48.11 కోట్ల ఆస్తిపన్ను వసూలు జరిగినట్టు అధికారులు వెల్లడించారు. ఈ ఆర్థిక సంవత్సరం ముగియడానికి నెల 20 రోజులు మాత్రమే మిగిలి ఉండగా ఇంకా రూ.24.31 కోట్ల ఆస్తిపన్ను వసూలు చేయాల్సి ఉంది. ఈ ఏడాది వసూలు లక్ష్యం సాధించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమించాల్సి ఉంటుంది. ఈ మేరకు రెవెన్యూవిభాగం అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

రైతుల ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యం

ఘట్‌కేసర్‌లో వాణిజ్య సముదాయాలను ప్రారంభిస్తున్న సింగిరెడ్డి రాంరెడ్డి తదితరులు.

ఘట్‌కేసర్, ఫిబ్రవరి8: రైతుల ఆర్థిక ప్రయోజనాలే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు మండల రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలోని రైతు సేవా సహకార సంఘం ఆవరణలో నిర్మించిన వాణిజ్య సముదాయాలను మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్ లతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనంతరెడ్డి, మాజీ చైర్మన్ స్వామి, డైరెక్టర్లు లక్ష్మారెడ్డి, జడిగే రమేశ్, చందుపట్ల ధర్మారెడ్డి, శ్రవంతి, బాల్ రాజు, మహేందర్ నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కొంతం అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కందుల కుమార్, నాయకులు ముత్యాలు యాదవ్, సిరాజ్, మాధవరెడ్డి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

శామీర్‌పేట, ఫిబ్రవరి 8: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని శ్రీశివరాజ హరిహర దేవస్థానం చైర్మన్ వంగ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని శ్రీశివరాజ హరిహర దేవస్థానం నూతన కమిటీ చైర్మన్‌గా వంగ శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు జెర్రిపోతుల నర్సింలు, రాంపల్లి మహేశ్వరి, మేడిపల్లి బాల్‌రాజ్, ఆలయ నూతన అర్చకులు త్రిగుళ్ల సంతోష్‌శర్మగా ఎన్నిక కార్యవర్గంతో శనివారం ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ ప్రణీత్ ప్రమాణ స్వీరారోత్సవం చేయించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, వజ్రేశ్‌యాదవ్, ఏఎంసీ చైర్మన్ నర్సింలుయాదవ్, మాజీ జడ్పీటీసీలు హరివర్ధన్‌రెడ్డి, నక్క ప్రభాకర్‌గౌడ్, తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ నాగజ్యోతి, ఎంపీవో మంగతాయారు, మాజీ సర్పంచ్‌లు జాము రవి, వెంకటేశ్, మాజీ ఎంపీటీసీలు నాగరాజు, జైపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్‌లు మురళిగౌడ్, వెంకటరమణారెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

నూతన కమిటీని అభినందిస్తున్న తహసీల్దార్ వెంకనర్సింహా రెడ్డి

మురికి కూపంగా చింతలచెరువు

బోడుప్పల్ ఫిబ్రవరి 8: బోడుప్పల్ నగరపాలక సంస్థ పరిధిలోని చెంగిచెర్లలో చింతలచెరువు మురికి కూపంగా మారింది. ఎగువ ప్రాంతంలో ఉన్న ఎమ్మార్ కాలనీ, ఇందిరానగర్, క్రాంతి కాలనీ ఈదయ్యనగర్,దత్తాత్రేయ కాలనీ, చెంగిచెర్ల ఓల్డ్ విలేజ్ కాలనీల నుంచి వస్తున్న డ్రైనేజీ నేరుగా చింతలచెరువులోకి చేరడంతో చెరువులోని నీరు విషపూరితంగా మారుతుందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 34 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చింతలచెరువులోకి కలుషిత జలాలు రావడంతో అందులో ఉన్న చేపలు మృత్యువాత పడుతున్నాయి. కంప చెట్లు, పిచ్చిమొక్కలతో పరిసర ప్రాంతాలు కంపు కొడుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డ్రైనేజీ అవుట్ లెట్ ను ఏర్పాటు చేయాలి

బోడుప్పల్ కార్పొరేషన్ చెంగిచెర్ల పరిధిలోని దాదాపు ఇరవై ఎనిమిది కాలనీల డ్రైనేజీ వాటర్ నేరుగా చింతలచెరువులోకి చేరి పరిసర ప్రాంతాలు దుర్గంధం

చెరువులో పేరుకుపోయినగుర్రపు డెక్క,చెత్తాచెదారం

పూరితంగా మారుస్తున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకొని డ్రైనేజ్ అవుట్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పార్కుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

మల్లాపూర్, ఫిబ్రవరి 8: మీర్‌పేట్ హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని పార్కులలో అన్ని వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ జె. ప్రభుదాస్ అన్నారు. శనివారం ఆయన డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్‌ను జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఏఈ లింగారావు, వర్క్‌ఇన్‌స్పెక్టర్ చారి,నాయకులు చారి, రామకృష్ణ, బాలనర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి ప్రదర్శన

నృత్యం ప్రదర్శనలో కళాకారులు

ఉప్పల్ ఫిబ్రవరి 8: ఉప్పల్ శిల్పారామంలో శనివారం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్య బృందం చే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రంగపూజ, శ్రీ గణపతిమ్, విన్నపాలు, నమశ్శివాయ, జతిస్వరం, ఇదిగో భద్రాద్రి , దశావతర శబ్దం, మొదలైన అంశాలను ప్రదర్శించారు. శ్రీదేవి, అలేఖ్య రెడ్డి, జెస్సికా, కైవల్య, సుదీక్ష, నమ్రత, మహతి,నక్షత్ర, స్నిగ్ధ, సాయి కృతిక, హంసిని, అనేక, హోషిక, జోషిక, షాలిని, నిశిత తమ నుత్య ప్రదర్శనతో సందర్శకులను మెప్పించారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడాలి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న రజకసంఘం నేతలు

జవహర్‌నగర్న,ఫిబ్రవరి8: అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వ స్థలాలను కాపాడాని కార్పొరేషన్ కమిషనర్‌కు రజక సంఘం నేతలు శనివారం వినతిపత్రం అందజేశారు. జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని సర్వే నెం. 655లోని స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేయాలని చూస్తున్నారని జవహర్‌నగర్ మడేలయ్య రజక సంఘం అధ్యక్షుడు శనిగరం నర్సింహ ఆధ్వర్యంలో కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన కమిషనర్ స్థలంలో సూచిక బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పాడు. దీంతో రజక సంఘం నేతలు కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, రాములు, సుధాకర్, కనకరాజు, యాదగిరి, రాములు, నాగరాజు, ఆంజనేయులు, శంకర్, బాగయ్య పాల్గొన్నారు.

గురుకుల్‌కు పూర్వ వైభవం వచ్చేలా కృషి



ఉత్తరాలను పోస్టు చేస్తున్న మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్

ఘట్‌కేసర్, ఫిబ్రవరి 8: విద్యాలయాల అభివృద్ధిపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి యాదవ్ ఆరోపించారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద గురుకుల్ విద్యాలయానికి పూర్వ వైభవం కల్పించేలా అభివృద్ధి పర్చాలని చేపట్టిన ఉత్తరాల ఉద్యమంలో భాగంగా శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఉత్తరాలను పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొత్తకొండ వెంకటేశ్, కందిప్రేమ్‌కుమార్, శశిధర్, కుమార్, కేఫా, గణేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చీర్యాల గ్రామంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్లు

కీసర, ఫిబ్రవరి 8:నాగారం మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామంలో ట్రీనిటీ దవాఖాన ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం డాక్టర్ రాజు,డాక్టర్ ప్రగతి నేతృత్వంలోసుమారు 150మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎస్. శ్రీనివాస్ గౌడ్, కొల కృష్ణ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణ యాదవ్, ఎస్. శ్రీనివాస్ గౌడ్, మధుసుదన్‌రెడ్డి, అమర్నాథ్ పాల్గొన్నారు.

మహిళా ఖైదీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

శామీర్‌పేట, ఫిబ్రవరి 8: జైళ్లలో ఉన్న మహిళా ఖైదీల హక్కుల పరిరక్షణకు న్యాయ నిపుణులు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. శనివారం శామీర్‌పేటలోని నల్సార్ విశ్వ విద్యాలయంలో వైస్‌ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ శ్రీకృష్ణదేవరావు ఆధ్వర్యంలో జాతీయ మహిళా కమిషన్ సహకారంతో నల్సార్ యూనివర్సిటీ ఆఫ్‌లా చైల్డ్ అండ్ యూత్ లా సెంటర్ జైళ్లలో ఉన్న మహిళా ఖైదీల కు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రిజిస్ట్రార్ వాసంతి అధ్యక్షతన జరిగిన సదస్సులో న్యా య నిపుణులు, న్యాయవాదులు, మహిళా కమిషన్ సభ్యులు పాల్గొని, మహిళా ఖైదీల హక్కులు, సత్వర న్యాయం, వారి పిల్లల పునరావాసం తదితర విషయాలపై విస్తృతంగా చర్చించారు. శిక్ష పడిన మహిళల్లో సానుకూల మార్పునకు కారాగాలు కేంద్రాలుగా మారాలని తమిళనాడు వెల్లూరులోని అకాడమీ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ మాజీ డైరెక్టర్ ఎంఆర్ అహ్మద్ అన్నారు.మొదటి సెషన్ చర్చలో న్యాయ నిపుణులు, పలు రాష్ట్రాల మహిళా కమిషన్ సభ్యు లు సతీదేవి, ఇందిరా, ఎం. రామస్వామి, రాఖీ, రిజ్వాన్ అక్తర్, అజ య్‌కుమార్, ఐఐటీఢిల్లీకి చెందిన డాక్టర్ మహూయ బందోపాధ్యాయ పాల్గొన్నారు. న్యాయ సహాయాన్ని పొందడంలో సవాళ్లు, న్యాయ సహాయాన్ని అందించడంలో లీగల్ ఎయిడ్ సర్వీసెస్ అథారిటీల పాత్రపై రెండో సెషన్‌లో చర్చ జరిగింది. సామజిక కార్య కర్త భూమిక మహిళా పత్రికా, సహ్య కేంద్రం నిర్వాహకురాలు , న్యాయ వేత్త కొండవీటి సత్యవతి, టాటా ఇని స్టిట్యూట్ ఆఫ్ అసోసియేషన్ సైన్సెస్ ప్రొఫెసర్ విజమ్ రాఘవన్, కర్ణాటకకు చెందిన డేవిస్, తమిళనాడు చెం దిన డాక్టర్ బ్యూలా ఇమ్మాన్యు యేల్, పుదుచ్చేరికి చెం దిన డాక్టర్ ఎస్.శాంతలక్ష్మి, నల్సార్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళీ కర్ణం పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న వీసీ ప్రొఫెసర్ శ్రీకృష్ణ దేవరావు, న్యాయ నిపుణులు

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

మేడ్చల్, ఫిబ్రవరి 8: అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. మేడ్చల్‌లోని కిష్టాపూర్ రోడ్డులోని జమున వెంచర్‌లో ఆర్మూర్ శ్రీనాథ్ అనే వ్యక్తి ప్రీకాస్ట్ వాల్స్‌తో ఓ గదిని నిర్మించి, కృష్ణ వేణి సిమెంట్ వర్క్‌పేరుతో వ్యాపారాన్ని ప్రారంభించి, అక్కడే నివాసం ఉంటున్నాడు. అతడి వద్ద కన్నా(40), మద్దూరి రాజు(34) కార్మికులు